సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2261 0835
ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

అక్టోబర్ 03, 2018

**మిల్లత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, దావణగెరె, కర్ణాటక పై జరిమానా విధింపు.**

డైరెక్టర్స్ మరియు వారి బంధువులకు అడ్వాన్సులు జారీచేయడం, ఆధార పత్రాలు లేకుండా వాహన ఋణాలు/సిబ్బందికి ఋణాలు మంజూరు చేయడం, నెలమొత్తంలో పది లక్షల రూపాయలకు పైబడిన నగదు లావాదేవీలను ఫైనాన్షియల్ ఇంటలిజెన్స్ యూనిట్, భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ కు నివేదించక పోవడం నకు సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన ఆదేశాలు/ సూచనలు మరియు నిబంధనలను బ్యాంక్ ఉల్లంఘించినందులకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 47A రెడ్ విత్ సెక్షన్ 46 (4) **(కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయ రిజర్వు బ్యాంకు తమకు దఖలుపరచబడిన ఆధికారాలతో** మిల్లత్ **కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్**, దావణగెరె, కర్ణాటక, పై ₹ 15.00 లక్షల (పదిహేను లక్షల రూపాయలు) నగదు జరిమానా విధించింది

2. భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంక్ మౌఖిక వినతిని కోరింది. ఈ సందర్భంగా నిజానిజాలు, బ్యాంక్ ఇచ్చిన సమాధానం లను పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వు బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

అజిత్ ప్రసాద్
అసిస్టెంట్ అడ్వైజర్

పత్రికా ప్రకటన: 2017-2018/765